ప్రభాత
సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక
వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 15 మే 2025 సంపుటి: 01, సంచిక : 11

### ఆత్మనిర్బర్ నిధి రుణాలకు బ్రేక్...

**మెదక్ :** :పట్టణ ప్రాంతాలలో చిరు, వీధి వ్యాపారులకు అం దించే ప్రధానమంత్రి స్వనిధి (ఆత్మనిర్భర్ నిధి) రుణాల ప్రక్రియలో ప్రధాన భూమిక పోషించే సైట్ మూడు నెలలుగా పని చేయ డం లేదు. దీంతో స్వనిధి రుణాలు అందడంలేదు. తొలి, మలి దశ రుణాల కోసం ఎదురు చూస్తున్న వీధివ్యాపారులు కొంత నిరాశకు గురవుతున్నారు. మున్సిపాలిటీల్లో చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగించే వీధివ్యాపారులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. 2020లో కరోనా లాక్ డౌన్ నుంచి ఆత్మనిర్బర్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద గుర్తించిన వీధి వ్యాపారులకు మొదటి విడతలో లబ్దిదారుడికి రూ.10 వేల రుణం అందజేశారు. ఈ మొత్తాన్ని బ్యాంకు ల ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ చేశారు

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# సీజేఐగా జస్టిస్ గవాయ్

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు
- తొలి బౌద్ధ, రెండో దళిత సీజేఐగా రికార్డు
- 1985లో న్యాయవాదిగా కెరీర్ ఆరంభం
- 2003లో హైకోర్టు.. 2019లో సుప్రీం జడ్జిగా..
- ఆర్టికల్ 370 రద్దు, బుల్డోజర్ న్యాయం
- తదితర కీలక తీర్పుల్లో భాగస్వామ్యం



## సిందూర్‌ను రాజకీయం చేస్తున్న భాజపా

- రాబోయే రోజుల్లో వివిధ రాష్ట్రాల్లో జైహింద్ సభ, ర్యాలీలు
- కాంగ్రెస్ విమర్శలు
- 'మోదీ మౌనం'పై జైహింద్ ర్యాలీల నిర్వహణకు నిర్ణయం
- పహల్గాం దాడికి కారకులైన ఉగ్రవాదులను త్వరగా పట్టుకుని విచారించాలని డిమాండ్

# భార్గవాస్త్రం సిద్ధం

- కౌంటర్-డ్రోన్ సిస్టమ్‌ను విజయవంతంగా పరీక్షించిన భారత్
- పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో, తక్కువ ఖర్చుతో 'భార్గవాస్త్ర' అభివృద్ధి
- గగనతల ముప్పును ఎదుర్కోవడంలో గొప్ప ముందడుగు





## రెండేళ్లలో కృష్ణా ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- కృష్ణా జలాల్లో 70% వాటా కోసం ట్రైబ్యునల్లో పట్టుబట్టండి
- నీటిపారుదల శాఖ అధికారులకు సీఎం ఆదేశం
- భూసేకరణ వేగంగా పూర్తయ్యేందుకు రెవెన్యూ విభాగంతోనూ సమన్వయం చేసుకోవాలి
- ప్రత్యేక అధికారులు పనులు వేగంగా జరిగేలా చూడాలి

### నేటి నుంచి సరస్వతీ నది పుష్కరాలు

కాళేశ్వరం వద్ద నదిలో పుష్కర ఆవాహన పూజతో ప్రారంభం

# టీపీసీసీకి జంబో కార్యవర్గం!

- కేసీ వేణుగోపాల్‌కు నివేదిక అందజేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్
- పీఈసీ, పీఏసీ, క్రమశిక్షణ కమిటీలపై సైతం ప్రతిపాదనలు
- కొత్త కార్యవర్గంలో నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు
- ఒక్కోవర్గం నుంచి ముగ్గురేసి పేర్ల చొప్పున 12 మంది పేర్లను సిఫార్సు
- హైకమాండ్ సూచనల మేరకు అందులో ఒకరి పేరు ఖరారు



**సూర్య న్యూఢిల్లీ**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ కూర్పు తుది దశకు చేరింది. పార్టీ అగ్రనాయకత్వం సూచనల మేరకు సిద్ధమైన కార్యవర్గ ప్రతిపాదనల జాబితాను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ బుధవారం ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు అందజేశారు. కార్యవర్గంతోపాటు పార్టీలోని వివిధ కమిటీల చైర్మన్లకు సంబంధించిన పేర్లను అందులో చేర్చారు. దీనిపై తుది పరిశీలన అనంతరం రెండుమూడు రోజుల్లో కార్యవర్గ ప్రకటన ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కొత్తగా ఏర్పాటు చేయనున్న టీపీసీసీకి జంబో - మిగతా 2లో

# కట్టిన మూడేళ్లకే కూలింది

## ఈ భూ ప్రపంచంలో ఇలాంటి ప్రాజెక్టు కాళేశ్వరం ఒక్కటే



- నిజాం, నెహ్రూలు కట్టిన జలాశయాలు నేటికీ చెక్కు చెదరలేదు
- రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం కట్టినా 50 వేల ఎకరాలకు కూడా నీరివ్వలేదు: సీఎం రేవంత్‌రెడ్డి
- పదేళ్లలో రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టినా..ఉమ్మడి రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కాలేదు
- ఆ సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లిందంటూ నిలదీత
- నీళ్లు నాగరికతను నేర్పుతాయి.. తెలంగాణ ప్రజలకు ఉద్యమాన్ని నేర్పాయని వ్యాఖ్య
- నీటిపారుదల శాఖలో కొత్త ఏఈలు సహా 423 మందికి నియామక పత్రాలు అందజేత

**సూర్య హైదరాబాద్**

ఈ భూ ప్రపంచంలో కట్టిన మూడేళ్లకే కుప్పకూలిన ప్రాజెక్టు ఏదైనా ఉందంటే అది కాళేశ్వరం ఒక్కటే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. నిజాం కాలంలో మూసీ నదిపై కట్టిన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌తో పాటు జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి సాగునీటి ప్రాజెక్టులు ఎన్ని ఉపద్రవాలు వచ్చినా ఇప్పటికీ చెక్కు చెదరలేదని చెప్పారు. కానీ మూడేళ్లలోనే కాళేశ్వరం.. కట్టడం, కూలడం రెండూ జరిగిపోయాయని అన్నారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టినా 50 వేల ఎకరాలకు కూడా నీరివ్వలేదని విమర్శించారు. నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్లుగా, టెక్నికల్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు పొందిన 423 మందికి బుధవారం జలసౌధలో జరిగిన కార్యక్రమంలో సీఎం నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న వారికి పలు సూచనలు చేస్తూ.. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల తీరుతెన్నులను వివరించారు. 'నీళ్లు నాగరికతను నేర్పుతాయి. తెలంగాణ ప్రజలకు నీళ్లు ఉద్యమాన్ని నేర్పాయి. నీళ్ల కోసం పరితపించి పోరాడాం. అంతటి ప్రాధాన్యత గల నీటిపారుదల శాఖలో పనిచేయడం ఉద్యోగం కాదు. భావోద్వేగం. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది నీళ్లు, నిధులు నియామకాలు. ఈ మూడింటితో కూడిన భావోద్వేగాన్ని ఓ రాజకీయ - మిగతా 2లో




## కర్రెగుట్టల్లో 31 మంది మావోయిస్టులు హతం

- ఇప్పటి వరకు 28 మందిని గుర్తించాం
- వీరందరిపై రూ.1.72 కోట్ల రివార్డు
- మావోయిస్టు అగ్రనేతలూ హతమై ఉంటారు!
- సెర్చ్ ఆపరేషన్‌లో మృతదేహాలు దొరుకుతున్నాయి
- ఐఈడీలు, అధునాతన తుపాకులు స్వాధీనం
- ఆపరేషన్ కగార్ కొనసాగుతుంది
- మావోయిస్టులకు లొంగిపోవడం తప్ప మరో దారి లేదు
- సీఆర్పీఎఫ్ డీజీ జి.పి.సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్
- మార్చి 31, 2026 కల్లా నక్సల్స్ రహిత భారత్: షా

# కట్టిన మూడేళ్లకే కూలింది

-మొదటిపేజీ తరువాయి

పార్టీ వాడుకుని పదేళ్లు అధికారంలో కొనసాగింది. పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కానీ ఉమ్మడి రాష్ట్రంలో జలయజ్ఞంలో భాగంగా ప్రారంభమై పెండింగ్‌లో ఉన్న ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. పాలమూరు%–%రంగారెడ్డి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్, దుమ్ముగూడెం, సీతారామ ప్రాజెక్టులు ఒక్కటి కూడా పూర్తి కాలేదు. ఈ రూ.2 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి పోయాయి? 10 ఏళ్లు నియామకాలు జరగలేదు. మేం ఇప్పటివరకు నీటి పారుదల శాఖలో 1,161 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. లష్కర్లుగా మరో 2 వేల మందిని నియమించాం. మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత సాగునీటి పారుదలకే..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆ మూడుచోట్లా కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదు**

'సాగునీటి ప్రాజెక్టులు ఎలా కట్టాలో.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య మొదలు సాంకేతిక పరిజ్ఞానం లేని సమయంలో నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్ కట్టిన ఇంజనీర్లు చూపించారు. 2009లో వచ్చిన వరదలకు శ్రీశైలం ప్రాజెక్టు కొట్టుకుపోతుందేమోనని భయపడ్డా. కానీ ఆ కట్టడానికి ఏం కాలేదు. ఒక ప్రాజెక్టు ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనే దానికి ఉదాహరణ కాళేశ్వరం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కట్టిన చోట కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదు. హెలికాప్టర్‌లో వెళ్తూ కిందకు చూపించి మూడు బరాజ్‌లు కట్టించారు. 80 వేల పుస్తకాలు చదివిన వ్యక్తి ఇంజనీరుగా మారి కట్టిన కాళేశ్వరం పరిస్థితి ఇది.

**ఎవరి పని వారు చేయాలి**

ఇంజనీర్ల పని ఇంజనీర్లే చేయాలి. రాజకీయ నాయకుల పని రాజకీయ నాయకులే చేయాలి. ఇంజనీర్లు తమ విచక్షణతోనే పనిచేయాలి. పరిమిత జ్ఞానంతో రాజకీయ నాయకులు చెప్పే మాటలు వింటే నష్టపోయేది మీరే. అలా చేసిన వాళ్లు ఊచలు లెక్కించాల్సిన పరిస్థితి ఎదురుకాబోతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలడానికి అధికారులే బాధ్యులన్నట్టుగా నివేదికలు వస్తున్నాయి. మీరు కట్టే ప్రాజెక్టులు భావితరాలకు



ఉపయోగపడతాయి. 30 ఏళ్లు కష్టపడితే తప్ప అసిస్టెంట్ ఇంజనీర్.. ఇంజనీర్ ఇన్ చీఫ్ కాలేరని గుర్తుంచుకోవాలి. కుప్పకూలిన ప్రాజెక్టు కాళేశ్వరంను ఇంజనీర్లుగా ఉద్యోగాలు పొందిన వారు సందర్శించాలి..' అని రేవంత్ చెప్పారు.

**'సీతారామ' కూడా లోపభూయిష్టంగానే ఉంది**

సీతారామ ప్రాజెక్టు కూడా లోపభూయిష్టంగానే ఉంది. 45 కిలోమీటర్ల అతి పొడవైన టన్నెల్ ప్రాజెక్టు ఎస్ఎల్‌బీసీ 75 శాతం ఎప్పుడో పూర్తయితే పదేళ్లలో 10 కిలోమీటర్ల పనులు పూర్తి చేయలేదు. 3.36 లక్షల ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టును పదేళ్లు పట్టించుకోకపోతే మళ్లీ మేం అధికారంలోకి వచ్చిన తరువాత పనులు ప్రారంభించాం. అయితే పదేళ్లు పనులు జరగక సొరంగం కుప్పకూలి 8 మంది ప్రాణాలు కోల్పోయారు.

**ఏటా 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు లక్ష్యం: మంత్రి ఉత్తమ్**

రాష్ట్రంలో సాగునీటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతి ఏటా 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. నీటిపారుదల శాఖలో తొలిసారిగా ఉద్యోగ ఖాళీలన్నింటినీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నిధుల కొరత వచ్చినా ప్రాజెక్టులు పూర్తి చేస్తాం..**

'సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలి. తెలంగాణకు అతిపెద్ద సెంటిమెంట్ నీళ్లు. నిధుల కొరత వచ్చినా, ఏదోరకంగా పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తాం. గ్రూప్ వన్ నియామకాలను అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో తెలుసు. త్వరలోనే గ్రూప్స్ ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తాం' అని సీఎం అన్నారు.

# వన్యప్రాణుల రక్షణకు చర్యలు

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చి'చిలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం భూ, అటవీ జంతువుల పరిరక్షణకు తీసుకున్న చర్యలను వివరిస్తూ నివేదిక అందజేసింది. ప్రభుత్వం తరఫున ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావు వివరాలు, ఫొటోలతో సహా అత్యున్నత న్యాయస్థానానికి అందజేశారు. '100 ఎకరాల్లో అటవీ నిర్మూలన కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించడానికి తీసుకోవలసిన చర్యలు, తక్షణం అమలు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించాలని రాష్ట్ర వన్యప్రాణి ఉన్నతాధికారులను ఆదేశించాం. ఏప్రిల్ 17, 21, మే 3, 8న రాష్ట్ర చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్, వన్యప్రాణుల నిర్వహణ నిపుణులతో కంచ గచ్చిబౌలి భూములను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ భూములు 2,374 ఎకరాల్లో విస్తరించి ఉండగా, అందులో 400 ఎకరాలు వివాదాస్పదంగా మారింది. ఇవన్నీ రాళ్లు, చెట్లు, గడ్డితో కూడిన భూములు. అధికారుల తనిఖీల సమయంలో కొన్ని పక్షులు, మచ్చల జింకలు కనిపించాయి. ఈ ప్రాంతంలో చాలా వీధి కుక్కలు తిరుగుతున్నాయని, వాటి కారణంగా వన్యప్రాణులకు ముప్పు కలిగే అవకాశం ఉందని గ్రహించారు. దీనిపై జీహెచ్ఎంసీ కమిషనర్‌కు చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ చేసిన అభ్యర్థన మేరకు ఏప్రిల్ 4 నుంచి 30 మధ్య 26 వీధి కుక్కలను పట్టుకోవడానికి బృందాలను నియమించి చర్యలు తీసుకున్నాం'అని పేర్కొన్నారు.

**సీసీ కెమెరాలు అమర్చాం**



'భూముల్లో వన్యప్రాణులపై నిఘా, రక్షణ కోసం 24 గంటలూ 3 షిఫ్టుల్లో ఐదుగురితో మూడు బృందాలను నియమించాం. నరికిన, ఎండిన చెట్లతో పాటు పొదలు ఎక్కువగా ఉండటం, వేసవిలో అగ్ని ప్రమాదాలకు అవకాశం ఉండటంతో నివారణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాం. వారికి ప్రత్యేక అగ్నిమాపక యంత్రాలు అందజేశాం. ఏ ప్రాంతంలోనైనా వన్యప్రాణుల కదలికల పర్యవేక్షణ, సంగ్రహణకు 20 కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేశాం. జింకల నీటి అవసరాలకు 12 కృత్రిమ నీటి వనరులను నెలకొల్పాం. భద్రత పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలు అమర్చాం. అడవి జంతువుల భద్రత కోసం వర్సిటీ, టీజీఐఐసీ, పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నారు. తక్షణ పశువైద్య సంరక్షణ, చికి త్స కోసం తెలంగాణ అటవీ శాఖతో కలిపి యాంటీ పోచింగ్ పేరిట స్క్వాడ్‌ను ఏర్పాటు చేశాం. అటవీశాఖ ఆధ్వర్యంలో చెట్ల పెంపకానికి చర్యలు తీసుకోవడంతోపాటు ఇకపై చెట్లను ఎవరూ నరకకుండా జాగ్రత్తలు తీసుకున్నాం'అని నివేదికలో వివరించారు. ఈ కేసుపై గురువారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది.

# చెరుకు పంటకూ బోనస్!

సంగారెడ్డి

చెరుకు పంటకూ బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. టన్నుకు రూ.500 వరకు ఇవ్వాలని కేన్ కమిషనరేట్ నుంచి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్లినట్టు సమాచారం. అయితే టన్నుకు రూ.225 చొప్పున చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించినట్టు కేన్ కమిషనరేట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నిర్ణయంతో చెరుకు సాగు విస్తీర్ణం పెరిగేలా రైతులను ప్రోత్సహించడంతోపాటు, చక్కెర పరిశ్రమలు, చెరుకు ఆధారిత పరిశ్రమలకు సైతం ఊతమిచ్చేలా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

**సాగు పెరిగితే సర్కారుకు భారీగా ఆదాయమే..**

రాష్ట్రంలో చెరుకు సాగు విస్తీర్ణం పెరిగితే సర్కారుకు ఆదాయం పెరుగుతుంది. ఎకరం సాగైతే సర్కారు ఖజానాకు సుమారు రూ.10 వేల వరకు ఆదాయం లభిస్తుందని సంబంధిత పరిశ్రమల వర్గాలు లెక్కగట్టాయి. చెరుకు నుంచి చక్కెరతోపాటు ఉప ఉత్పత్తులు వస్తాయి. లిక్కర్ తయారీకి అవసరమైన మొలాసిస్ (రెక్టిఫైడ్ స్పిరిట్), ఇథనాల్ (గ్రీన్ ఫ్యూయల్) తయారీకి చెరుకే మూలాధారం. చక్కెరతోపాటు, ఈ ఉప ఉత్పత్తులపై సర్కారుకు భారీగా పన్ను రాబడి ఉంటుంది. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో ఉన్న నిజాం%–%దక్కన్ షుగర్స్ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాప్రతినిధుల బృందాలు ఇటీవల మహారాష్ట్రలోని సాంగ్లీ ప్రాంతంలో ఉన్న చక్కెర కర్మాగారాలను సందర్శించింది. అక్కడి ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలను పరిశీలించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం చెరుకు పంటకు బోనస్ ఇవ్వాలని నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. త్వరలోనే బహిరంగసభ ఏర్పాటు చేసి ఈ బోనస్ నిర్ణయాన్ని ప్రకటించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇటీవల అన్ని జిల్లాలకు చెందిన సీడీసీ (కేన్ డెవలప్‌మెంట్ కమిటీ) చైర్మన్లు ప్రభుత్వ పెద్దలను కలిశారు.

**ఏటా పడిపోతున్న విస్తీర్ణం**

రాష్ట్రంలో చెరుకు సాగు విస్తీర్ణం ఏటా తగ్గిపోతోంది. ఒకప్పుడు ఐదు లక్షల ఎకరాల వరకు ఉండే ఈ పంట విస్తీర్ణం ఇప్పుడు 82 వేల ఎకరాలకే పరిమితమైంది. ఒక్క సంగారెడ్డి జిల్లాలోనే 28 వేల ఎకరాలు సాగవుతుండగా, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, వనపర్తి, మహబూబ్‌నగర్, జగిత్యాల జిల్లాలో అక్కడక్కడా చెరుకు సాగవుతోంది.

**మూతపడుతున్న పరిశ్రమలు..**

చెరుకు సాగు విస్తీర్ణం పడిపోవడంతో చక్కెర కర్మాగారాలు మూతపడుతున్నాయి. ఇప్పటికే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఉన్న ట్రైడెంట్ చక్కెర కర్మాగారం గత ఏడాదే మూతపడిన విషయం విదితమే. ప్రస్తుతం కేవలం ప్రైవేట్ రంగంలోని చక్కెర కర్మాగారాలే పనిచేస్తున్నాయి. చెరుకు సాగువిస్తీర్ణం ఇలాగే తగ్గుతూ పోతే కర్మాగారాలు ఒక్కొక్కటిగా మూతపడే అవకాశాలున్నాయి. దీంతో బోనస్ ఇచ్చి సాగు విస్తీర్ణం పెంచడం ద్వారా ఈ పరిశ్రమలకు ఊతమిచ్చినట్టు కూడా అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## టీపీసీసీకి జంబో కార్యవర్గం!

-మొదటిపేజీ తరువాయి

కార్యవర్గమే ఉండనున్నట్టు తెలుస్తోంది. కొత్త కార్యవర్గంలో నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు ఉంటారు. మొదట ఐదు నుంచి ఆరు పేర్లు అనుకున్నా, దానిని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రెడ్డి వర్గాలకు ఇచ్చేలా నాలుగుకు కుదించారు. ఈ పోస్టు కోసం ఎక్కువ మంది పోటీలో ఉన్న నేపథ్యంలో ఒక్కోవర్గం నుంచి ముగ్గురేసి పేర్ల చొప్పున 12 మంది పేర్లను సిఫార్సు చేశారు. హైకమాండ్ సూచనల మేరకు అందులో ఒకరి పేరు ఖరారు కానుంది. వైస్ ప్రెసిడెంట్లుగా 35 మంది వరకు ఉంటారు. అయితే 50 మంది పేర్లను ఏఐసీసీ ముందుంచినట్టు తెలుస్తోంది. ప్రధాన కార్యదర్శులుగా 80 మందిని నియమించుకున్నారు. ప్రతి జిల్లాకు కచ్చితంగా ఇద్దరేసి చొప్పున అవకాశం ఉంటుంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి మాత్రం ఎక్కువ మందికి అవకాశం కల్పించనున్నారు. పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ (పీఈసీ), పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ (పీఏసీ), క్రమశిక్షణ కమిటీ, ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ, ప్రచార కమిటీ, మీడియా కమిటీలకు సైతం పలువురు పేర్లను సిఫార్సు చేస్తూ ప్రతిపాదనలను టీపీసీసీ చీఫ్ ఏఐసీసీకి అందజేశారు. వీటిపై మరోమారు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తోపాటు రాష్ట్ర నేతలను సంప్రదించిన అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశముంది.

## రెండేళ్లలో కృష్ణా ప్రాజెక్టులు పూర్తి చేయాలి

హైదరాబాద్

రాబోయే రెండేళ్లలో అంటే 2027 జూన్ రెండు నాటికి రాష్ట్రంలో కృష్ణా నదిపై అసంపూర్తిగా ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. దీనికి అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని జలసౌధలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, రాహుల్ బొజ్జా, ప్రశాంత్ పాటిల్, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, ఎత్తిపోతల సలహాదారు పెంటారెడ్డి, ఈఎన్సీ అనిల్‌కుమార్, సీఈలతో సీఎం దాదాపు మూడు గంటల పాటు సమీక్ష నిర్వహించారు. కృష్ణా బేసిన్‌లో ప్రభుత్వం ప్రాధాన్యంగా ఎంచుకున్న ప్రాజెక్టులకు నిధుల ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్థిక శాఖను సీఎం ఆదేశించారు. భూసేకరణ వేగంగా పూర్తయ్యేందుకు రెవెన్యూ విభాగంతోనూ సమన్వయం చేసుకోవాలని, ప్రత్యేక అధికారులు పనులను వేగంగా జరిగేలా చూడాలని కోరారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో ఉదండాపూర్ జలాశయం వరకు పెండింగ్ పనులను 18 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కోయిల్‌సాగర్‌ను వచ్చే ఏడాది జూన్ లోగా, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల పథకాలను ఈ ఏడాది డిసెంబరు లోపు పూర్తి చేయాలని సూచించారు.

కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధంగా రావాల్సిన వాటా సాధనకు చేస్తున్న ప్రయత్నాలను మరింత ముమ్మరం చేయాలని సీఎం సూచించారు. తెలంగాణ ప్రయోజనాలను అత్యంత ప్రాధాన్యంగా గుర్తించాలని అన్నారు. కృష్ణా నది పరీవాహక ప్రాంతం సుమారు 70 శాతం తెలంగాణలో ఉండగా కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి తెచ్చుకునేలా ట్రైబ్యునల్ ఎదుట పట్టుబట్టాలని సూచించారు. గోదావరి బేసిన్ నుంచి పట్టిసీమ ద్వారా ఏపీ తీసుకుంటున్న 90 టీఎంసీలను నాగార్జునసాగర్ ఎగువన వాడుకునేలా నీటి కోటా పెంచుకోవాలని పేర్కొన్నారు. ఈ అంశాలన్నీ కృష్ణా బోర్డు దృష్టికి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యేనాటికి కృష్ణా నదిపై నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులకు కేటాయించిన నిర్ణీత నీటి వాటాల విషయంలో ప్రభుత్వ వాదనలు సమర్థంగా ఉండాలని అధికారులను, న్యాయనిపుణులను అప్రమత్తం చేశారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టేటప్పుడు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నీటి వాటాల అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

## నేటి నుంచి సరస్వతీ నది పుష్కరాలు



హైదరాబాద్

జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద అంతర్వాహిని సరస్వతీ నదికి గురువారం నుంచి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. బుధవారం రాత్రి 10.45 గంటలకు బృహస్పతిలోకి మిథున రాశిలో ప్రవేశిస్తుండటంతో సరస్వతీ నదికి పుష్కరాలు ప్రారంభమవుతున్నట్లు పండితులు పేర్కొన్నారు. అయితే రాత్రి సమయం కావడంతో గురువారం ఉదయం 5.44 గంటలకు అంతర్వాహిని సరస్వతీ నదికి విశేష పూజలతో పండితులు పుష్క రుడికి ఆహ్వానం పలుకుతారని కాళేశ్వరం దేవస్థానం వేదపండితులు వివరించారు. కాళేశ్వరాలయంనుంచి మంగళ వాయిద్యాలతో నదికి వెళ్లి గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. నదిలో నీటికి పంచ కలశాలలో ఆవాహన పూజ నిర్వహిస్తారు. పుష్కరునికి చీర, సారెతో ఒడి బియ్యం, పూలు, పండ్లు సమర్పిస్తారు. తర్వాత భక్తులందరూ పుష్కర సంకల్ప స్నానం చేస్తారు. మెదక్ జిల్లా రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి, మంత్రి శ్రీధర్‌బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, కమిషనర్ వెంకట్‌రావు, దేవాదాయశాఖ సలహాదారు గోవిందహరి, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే, ఉత్సవ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**పుష్కరాలకు సీఎం రేవంత్‌రెడ్డి**

నేటి నుంచి ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల్లో కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ ఘాట్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం సీఎం రేవంత్ పుణ్యస్నానం ఆచరిస్తారు. సీఎంతోపాటు పలువురు మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. పుష్కరాలకోసం దేవాదాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది.

**పుష్కరాల పవిత్రతను కాపాడాలి**

సరస్వతీ నది పుష్కరాల పవిత్రతను కాపాడుకోవడా నికి అందరూ చేతులు కలపాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరగను న్న సరస్వతీ నది పుష్కరాలను పురస్కరించుకుని కాలుష్య నియంత్రణ బోర్డు రూపొందించిన పోస్టర్‌ను బుధవారం మంత్రి ఆవిష్కరించారు.

# కర్రెగుట్టల్లో 31 మంది మావోయిస్టులు హతం

చర్ల

ఛత్తీసగఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో 21 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులను హతమార్చినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టు సమస్య అంతానికి ఇది ఆరంభమన్నారు. బీజాపూర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఆర్‌పీఎఫ్ డీజీ గ్యానేంద్ర ప్రతాప్(జీపీ) సింగ్, ఛత్తీసగఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతమ్.. కర్రెగుట్టల ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. మావోయిస్టులకు లొంగిపోవడం తప్ప మరో అవకాశం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ మావోయిస్టు పార్టీ, ఛత్తీసగఢ్ నక్సల్స్ కర్రెగుట్టలపై ఉన్నట్లు సమాచారం రావడంతో ఏప్రిల్ 21న ఆపరేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో బలగాలు కూంబింగ్ చేశాయని, ఆపరేషన్ సాగిన 21 రోజుల్లో 21 ఎన్‌కౌంటర్లు జరిగాయని చెప్పారు. అడవుల్లో 450 బీర్ బాంబులు, ఐఈడీలను గుర్తించి నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. మొత్తం 31 మంది మావోయిస్టులు చనిపోయారని, ఇప్పటివరకు 28 మందిని గుర్తించామని, ఏడుగురి మృతదేహాలను వారి కుటుంబాల కు అప్పగించామని వివరించారు. వీరందరిపై రూ.1.72 కోట్ల రివార్డు ఉందన్నారు. బలగాల దాడిలో చాలా మంది మావోయిస్టులు మృతి చెందారని, సెర్చ్ ఆపరేషన్‌లో మృతదేహాలు దొరుకుతున్నాయని తెలిపారు.

మృతుల్లో చాలా మంది కీలక నేతలు కూడా ఉంటారని పేర్కొన్నారు. ప్రధా న నేతలు చనిపోవడం లేదా గాయపడడం జరిగిందని తెలిపారు. గుట్టల్లో 214




మావోయిస్టు డంపులు గుర్తించామని, భారీగా ఐఈడీలు, డిటోనేటర్లు, బీజీఎల్ లాంచర్లు, వైర్లు, విప్లవ సాహిత్య పుస్తకాలు, జనరేటర్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నాలుగు ఆయుధ తయారీ ఫ్యాక్టరీలను ధ్వంసం చేశామన్నారు. చనిపోయిన మావోయిస్టుల నుంచి అధునాతన మెషిన్‌గన్స్, ఏకే 47, ఇన్సాస్ తుపాకు లు లభించాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో తాము అనుకున్న దానికంటే ఎక్కువే సాధించామన్నారు. మావోయిస్టుల సమస్యను అంతం చేసే క్రమంలో ఇది ఆరంభమేనని.. దేశంలో మార్చి 2026కల్లా నక్సల్స్‌ను పూర్తిగా ఏరిపారేస్తామని సింగ్ స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో 18 మంది జవాన్లు గాయపడ్డారన్నారు. మావోయిస్టుల కు లొంగిపోవడం తప్ప మరో అవకాశం లేదని చెప్పారు. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తామన్నారు.

**వచ్చే మార్చి కల్లా నక్సల్స్ రహిత దేశం: షా**

భద్రతా బలగాలు కర్రెగుట్టల్లో 31 మంది కరుడుగట్టిన నక్సలైట్లను హతమార్చడం ద్వారా దేశాన్ని నక్సల్స్ రహితం గా మార్చే లక్ష్యంలో కీలక ముందడుగు వేశాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెట్టేందుకు ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రభు త్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. మార్చి 31, 2026 కల్లా దేశాన్ని నక్సల్స్ రహితంగా చేస్తామని మరోసారి భారతీయులకు హామీ ఇస్తున్నట్లు బుధవారం ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు.

# సీజేఐగా జస్టిస్ గవాయ్

న్యూఢిల్లీ

జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా బుధవారం ప్రమాణం చేశారు. రాష్ట్రపతిభవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ గవాయ్ చేత ఈ మేరకు ప్రమాణం చేయించారు. ప్రమాణం అనంతరం జస్టిస్ గవాయ్ తన తల్లి కమల్‌తాయి గవాయ్‌కి పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, జేపీ నడ్డా, అర్జున్‌రాం మేఘ్వాల్, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్, మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, విపక్షనేత రాహుల్‌గాంధీ తదితరులు హాజరయ్యారు. 64 ఏళ్ల వయసున్న జస్టిస్ గవాయ్.. ఈ ఏడాది నవంబరు 23 వరకూ సీజేఐ పదవిలో కొనసాగనున్నారు. కాగా, జస్టిస్ గవాయ్ బౌద్ధమతావలంబకులు. తద్వారా దేశ తొలి బౌద్ధ సీజేఐగా నిలిచారు. అంతేకాదు జస్టిస్ బాలకృష్ణన్ తర్వాత సీజేఐ పదవిని చేపట్టిన రెండో దళితవ్యక్తిగా పేరొందారు.

జస్టిస్ గవాయ్ మహారాష్ట్రలోని అమరావతికి చెందినవారు. ఆయన తండ్రి ఆర్‌ఎస్ గవాయ్ సీనియర్ రాజకీయ నాయకుడు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (గవాయ్) పార్టీని స్థాపించి దళిత వర్గాల నేతగా పేరొందారు. 1985లో భూషణ్ రామకృష్ణ గవాయ్ న్యాయవాదిగా తన కెరీర్‌ను ప్రారంభించారు. 1992–93లో బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్‌గా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. 2000లో ప్రభుత్వ ప్లీడర్‌గా, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పదోన్నతి పొందారు. 2003లో బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. 2019 మే24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిపొందారు. సీజేఐగా మం గళవారం పదవీ విరమణ చేసిన జస్టిస్ సంజీవ్‌ఖన్నా అదే ఏడాది అదేరోజు సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు.

**700 ధర్మాసనాల్లో భాగస్వామి**

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ గత ఆరేళ్లలో దాదా పు 700 ధర్మాసనాల్లో ఉన్నారు. దాదాపు 300 తీర్పులను స్వయంగా రాశారు. పలు కీలక తీర్పుల్లో ఆయన భాగస్వామి. వాటిలో జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చిన ఆర్టికల్ 370ను కేంద్రం రద్దు చేయటానికి సమర్థన, పెద్దనోట్ల రద్దు సబబేనని తీర్పు, ఎన్నికల బాండ్లరద్దు, బుల్డోజర్లతో ప్రభుత్వమే నిందితుల ఇళ్ల ను కూల్చటాన్ని నిలిపివేస్తూ తీర్పు.. ఉన్నాయి. ఇటీ వల అలహాబాద్ హైకోర్టు జడ్జి ఒకరు.. నిందితుడు ఓ మహిళ పైజామా తాడు లాగటం, ఛాతిని తాకటం రేప్ కిందకు రాదంటూ ఇచ్చిన తీర్పును జస్టిస్ గవాయ్ సారథ్యంలోని బెంచ్ నిలిపేసింది.

**జై భీం అంటూ పలకరింపు**

సీజేఐగా ప్రమాణం అనంతరం సుప్రీంకోర్టులో తనను న్యాయవాదులు కలిసిన సందర్భంగా జస్టిస్ గవాయ్.. 'జై భీం' అంటూ వారిని పలకరించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితో 'జై భీం' నినాదం రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. కాగా, సీజేఐగా ప్రమాణం చేయటానికి కొన్ని రోజుల ముందు తన నివాసంలో జస్టిస్ గవాయ్ విలేకర్లతో మాట్లాడుతూ.. సీజేఐగా తనకు రాజ్యాంగమే అత్యున్నత ప్రమాణంగా ఉంటుందని స్పష్టం చేశారు. పదవీ విరమణ తర్వాత ఏ ప్రభుత్వ పదవినీ చేపట్టబోనని చెప్పారు. తాజాగా, రిటైర్డ్ అయిన సీజేఐ సంజీవ్‌ఖన్నా కూడా ఏ పదవీ చేపట్టనని స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## అమెరికాకు ఇజ్రాయిల్ వార్నింగ్

# భారత్, పాకిస్తాన్ మధ్యజోక్యం వద్దు

**న్యూఢిల్లీ :** మొన్నటిదాకా భారత్–పాక్ గొడవతో తమకేమీ సంబంధం లేదన్న అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, కాల్పుల విరమణ కాగానే, మాటమార్చారు. ఇదంతా తనవల్లే అంటున్నారు. ట్రంప్ వ్యాఖ్యలను భారత్ ఖండించినా, ఆయన వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. క్రెడిట్ కోసం తెగ ఆరాటపడుతున్నారు. ఇటీవల సౌదీలోని రియాద్‌లో జరిగిన ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లోనూ ట్రంప్ ఇలాగే మాట్లాడారు. భారత్–పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ట్రంప్ ప్రతిచోటా దాని క్రెడిట్ తీసుకుంటున్నారు. తన సౌదీ పర్యటన సమయంలో తన ప్రసంగంలో తనను తాను ప్రశంసించుకు న్నాడు. భారత్–పాకిస్తాన్ శాంతికి ఘనతను తీసుకున్నాడు. అంతే కాదు, కాశ్మీర్ సమస్యను పరిష్కరిస్తానని కూడా ట్రంప్ అన్నారు. ఆ తరువాత అతనికి భారత ప్రభుత్వం నుండి తగిన సమాధానం వచ్చింది. అయితే తాజాగా ట్రంప్ తీరుపై అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్రుడు ఇజ్రాయెల్ తిరస్కరిస్తోంది.ట్రంప్ శాంతికర్తగా ఉండటానికి ఆసక్తిగా ఉన్నారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం, హౌతీలు–సిరియా, భారత్–పాకిస్తాన్‌లో శాంతి కోసం అనేక ఒప్పందాలు, చర్చలు జరుగుతున్నాయి. హమాస్– ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ తీసుకురావడానికి ఆయన హమాస్‌తో ప్రత్యక్ష చర్చలు కూడా ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తీరుపై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడానికి అమెరికా నిరంతర ప్రయత్నాల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాలో ఇజ్రాయెల్ తన యుద్ధాన్ని ఆపడానికి "ఎటువంటి మార్గం" లేదని అన్నారు.



బందీలను విడుదల చేయడానికి ఒప్పందం కుదిరినప్పటికీ, హమాస్ అంతమయ్యే వరకు తన ప్రచారం కొనసాగుతుందని ఆయన అన్నారు.

ట్రంప్ మధ్యప్రాచ్యానికి వచ్చిన రోజున గాజాలోని రెండు ఆసుపత్రులపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఇందులో కనీసం ఎనిమిది మంది మరణించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారునెతన్యాహు వ్యాఖ్యలు కాల్పుల విరమణ చర్చలను క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు హమాస్ చేసిన సంజ్ఞ ద్వారా ఈ చర్చలు పునరుద్ధరించారు. హమాస్ అమెరికన్ బందీలను విడుదల చేసినప్పుడు మాత్రమే ముందడుగు పడనుంది. ట్రంప్ ప్రస్తుతం మధ్యప్రాచ్య పర్యటనలో ఉన్నారు. తన పేరుకు మరో కాల్పుల విరమణను క్రెడిట్ తీసుకోవాలని ఆశిస్తున్నారు.అదే సమయంలో, నెతన్యాహు వైఖరి ఆయనకు, ట్రంప్ కు మధ్య పెరుగుతున్న అంతరాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలను చూస్తుంటే, అమెరికా–ఇజ్రాయెల్‌కు ఈ విధంగా సహాయం చేస్తూనే ఉంటుందా లేదా దానిలో కోత విధిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.

## భార్గవాస్త్రం సిద్ధం

న్యూఢిల్లీ

ప్రత్యర్థి దేశాల డ్రోన్లు, మానవ రహిత గగనతల వాహనాలను తుత్తునియలు చేసే స్వదేశీ కౌంటర్–డ్రోన్ సిస్టమ్ 'భార్గవాస్త్ర'ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల రూపంలో ఎదురవుతున్న ముప్పును సమర్థంగా తిప్పికొట్టడంలో గొప్ప ముందడుగు వేసింది. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్(ఎస్‌డీఏఎల్) అభివృద్ధి చేసిన ఈ డ్రోన్ల నిరోధక వ్యవస్థను ఒడిశా రాష్ట్రం గోపాల్‌పూర్‌లోని సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఆర్మీ ఎయిర్ డిఫెన్స్(ఏఏడీ) అధికారుల సమక్షంలో మంగళవారం పరీక్షించారు. మొత్తం మూడు ట్రయల్స్ నిర్వహించగా, అన్నీ విజయవంతమయ్యాయి. ఎక్కడా గురి తప్పలేదు. 'భార్గవాస్త్ర'లోని నాలుగు మైక్రో రాకెట్లు అన్ని నిర్దేశిత లక్ష్యాలను ఛేదించాయి. తొలుత రెండు రాకెట్లను వేర్వేరుగా ఫైర్ చేశారు. దాంతో రెండు ట్రయల్స్ పూర్తయ్యాయి. మూడో ట్రయల్‌లో భాగంగా.. మరో రెండు రాకెట్లను ఒకేసారి సాల్వో మోడ్‌లో కేవలం రెండు సెకండ్ల వ్యవధిలోనే పరీక్షించారు. నాలుగు రాకెట్ల పనితీరూ అద్భుతంగా ఉన్నట్లు తేలింది. అవి నిర్దేశిత లాంచ్ పారామీటర్లను సాధించాయి. భారీ డ్రోన్లతో దాడులు జరిగినప్పుడు వాటిని గురిపెట్టి కచ్చితంగా నేలకూల్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్ సొంతం చేసుకుంది. పాకిస్తాన్ ఉగ్రవాదులపై 'ఆపరేషన్ సిందూర్' ప్రారంభించిన కొన్ని రోజులకే భార్గవాస్త్రను విజయవంతంగా పరీక్షించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

భార్గవాస్త్రలో మొదటి దశలో ఆన్‌గైడెడ్ మైక్రో రాకెట్లు ఉంటాయి. ఇవి శత్రుదేశాల డ్రోన్లను కూల్చివేస్తాయి. ఇక రెండో దశలో గైడెడ్ మైక్రో మిస్సైల్ ఉంటుంది. ఇది పిన్‌పాయింట్ కచ్చితత్వంతో ప్రత్యర్థి డ్రోన్లను చిత్తుచేస్తుంది. శత్రువు డ్రోన్లు తప్పించుకొనే అవకాశమే ఉండదు. గైడెడ్ మైక్రో మిస్సైల్‌ను గతంలోనే పరీక్షించారు. అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో సమర్థంగా పనిచేసేలా భార్గవాస్త్రను అభివృద్ధి చేశారు. సముద్ర మట్టానికి 5 కిలోమీటర్లకుపైగా ఎత్తులోనూ చక్కగా పనిచేయగలదు. భారత సైనిక దళాల అవసరాలను అనుగుణంగా రూపొందించారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో, చాలా తక్కువ ఖర్చుతో భార్గవాస్త్రను డిజైన్ చేయడం విశేషం. త్రివిధ దళాల అవసరాల మేరకు ఇందులో అదనంగా మార్పుచేర్పులు చేసుకోవచ్చని ఎస్‌డీఏఎల్ వెల్లడించింది. అడ్వాన్స్‌డ్ సీ4ఐ(కమాండ్, కంట్రోల్, కమ్యూనికేషన్స్, కంప్యూటర్స్, ఇంటెలిజెన్స్) టెక్నాలజీతో భార్గవాస్త్ర పనిచేస్తుంది. గగనతలంలో ఎదురయ్యే ముప్పును రియల్%–%టైమ్‌లో ఎప్పటికప్పుడు గుర్తించవచ్చు. ఇందులోని రాడార్ 6 నుంచి 10 కిలోమీటర్ల దూరంలోని డ్రోన్లను గుర్తించగలదు. అలాగే ఎలక్ట్రో ఆప్టికల్/ఇన్‌ఫ్రారెడ్(ఈఓ/ఐఆర్) సెన్సార్లు 'లో రాడార్ క్రా%–%సెక్షన్' లక్ష్యాలను కనిపెట్టగలవు. కౌంటర్%–%డ్రోన్ టెక్నాలజీలో భార్గవాస్త్ర ఒక మైలురాయి అని ఎస్‌డీఏఎల్ అధికారులు చెబుతున్నారు. కొన్ని దేశాలు భార్గవాస్త్ర తరహాలో మైక్రో%–%మిస్సైల్ సిస్టమ్స్‌ను రూపొందించినప్పటికీ... పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో, తక్కువ ఖర్చుతో ఇలాంటి బహుళ దశలతో కూడిన కౌంటర్%–%డ్రోన్ వ్యవస్థను ఎవరూ తయారు చేయలేకపోయారు. భార్గవాస్త్రను హార్డ్‌కిల్ మోడ్‌లో రూపొందించారు. భారీ డ్రోన్లతోపాటు చాలా చిన్నస్థాయి డ్రోన్లను కూడా గుర్తించి, కూల్చివేయగలదు.

## సిందూర్'ను రాజకీయం చేస్తున్న భాజపా

దిల్లీ

'ఆపరేషన్ సిందూర్'ను భాజపా రాజకీయం చేస్తోందని కాంగ్రెస్ బుధవారం ఆరోపించింది. భారత్–పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించానన్న అమెరికా అధ్యక్షుడి ప్రకటనపై ప్రధాని మోదీ మౌనం పాటిస్తుండటాన్ని ప్రశ్నించింది. మోదీ వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా జై హింద్ ర్యాలీలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పలువురు సీడబ్ల్యూసీ సభ్యులు, సీనియర్ నేతలు బుధవారం సమావేశమయ్యారు. దీనికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శులు జైరాం రమేశ్, ప్రియాంకాగాంధీ, కె.సి.వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ సమావేశానికి హాజరుకాలేదు. పహల్గాం దాడి.. నిఘా వైఫల్యంపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్న తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది. పహల్గాం దాడికి కారకులైన ఉగ్రవాదులను త్వరగా పట్టుకుని విచారించాలని సీడబ్ల్యూసీ డిమాండ్ చేసింది. పహల్గాంలో భద్రతా లోపాలకు దారితీసిన పరిస్థితులపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరింది. భేటీ అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విలేకరులతో మాట్లాడారు.కేంద్రం, భాజపాల నుంచి సమాధానాలు డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో వివిధ రాష్ట్రాల్లో 'జైహింద్ సభ, ర్యాలీ'లను నిర్వహిస్తామన్నారు.

**లక్ష్మణరేఖను దాటిన థరూర్**

ఈ భేటీ అనంతరం పార్టీ వర్గాలు శశిథరూర్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాయి. "కాంగ్రెస్ ఓ ప్రజాస్వామ్య పార్టీ. నేతలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరుస్తారు. కానీ, శశిథరూర్ ఈసారి లక్ష్మణ రేఖ దాటారు. ఈ క్రమంలోనే వ్యక్తిగత అభిప్రాయాల వెల్లడికి ఇది సమయం కాదని, పార్టీ వైఖరికి కట్టుబడి ఉండాలని తాజా సమావేశంలో అధిష్ఠానం సైతం ఎవరి పేరు ఎత్తకుండానే స్పష్టం చేసింది" అని తెలిపాయి.

**అనవసర ప్రశ్నలకు దూరంగా ఉండండి**

**- కాంగ్రెస్‌కు భాజపా సూచన**

ఆపరేషన్ సిందూర్‌పై అనేక సందేహాలు లేవనెత్తుతున్న కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలపై భాజపా బుధవారం తీవ్రంగా విరుచుకుపడింది. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని, ప్రస్తుతానికి తాత్కాలికంగా నిలిచిందని..ఈ అంశంపై అనవసరపు, అసమంజసమైన ప్రశ్నలకు దూరంగా ఉండాలని హితవు పలికింది. రాజ్యసభ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఎక్కడా 'కాల్పుల విరమణ' పదాన్ని ఉపయోగించలేదని తెలిపారు. ద్వైపాక్షిక చర్చల ద్వారా పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ సమస్య పరిష్కారం కావాలని స్పష్టం చేసిందని చెప్పారు.

## జైశంకర్‌కు బుల్లెట్‌ప్రూఫ్ కార్లు


దిల్లీ



విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌కు భద్రత దృష్ట్యా అదనంగా రెండు ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ కార్లను కేటాయించినట్లు తెలుస్తోంది. భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జైశంకర్‌కు ఇప్పటికే సీఆర్‌పీఎఫ్ కమాండోలతో జెడ్–కేటగిరీ భద్రత కొనసాగుతోంది. గతంలో ఆయనకు పొంచి ఉన్న ముప్పు అంచనాలపై కేంద్రం 2023 అక్టోబరులో భద్రతను వై కేటగిరీ నుంచి జెడ్–కేటగిరీకి పెంచింది. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో మరోసారి ఆయన భద్రతను కట్టుదిట్టం చేయడం గమనార్హం.

# అమర వీరుడు సుఖ్‌దేవ్


భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువ లేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహెూర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురుతో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహెూరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 – మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహెూర్ నేషనల్ కాలేజిలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరులైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామచంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహెూరులో “నవ జవాన్ భారత సభ” ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు. 1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహెూర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ



స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. ఔఖతీత్ఖుత్ శీట జుఇవఎఝఅశీఅ ాఅ ావత్‌వఅషివ ాట ఐమ్మ్‌స్త్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహెూర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్ దేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహెూర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరి తీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని...సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహెూర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు.సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్ దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకు లను భారత స్వాతంత్ర్యో ద్యమము వైపుకు మరల్చింది.

# ముక్తిదాయకం.. పుష్కర స్నానం

మేషే గంగా వృషే రేవా మిథునేతు సరస్వతీ కర్కటే యమునా ప్రోక్తా సింహే గోదావరీ స్మృతా కన్యాయాం కృష్ణవేణీచ కావేరీ ధటకే స్మృతా వృశ్చికే తామ్రపర్ణీచ చాపే పుష్కర వాహినీ మకరే తుంగభద్రాచ కుంభే సింధునదీ స్మృతా మీనే ప్రణీతా నదీచ గురోస్సంక్రమణే స్మృతా పుష్కరాఖ్యౌ మునీనాంహి బుద్ధై స్మృతా..” దేవగురువగు బృహస్పతి మేష రాశిలో ఉన్నప్పుడు గంగానదికి, వృషభరాశిలో ఉన్నప్పుడు నర్మదా నదికి, మిథున రాశిలో ఉన్నప్పుడు సరస్వతీ నదికి, కర్కాటక రాశిలో ఉన్నప్పుడు యమునా నదికి, సింహరాశిలో ఉన్నప్పుడు గోదావరి నదికి, కన్యారాశిలో ఉన్నప్పుడు కృష్ణా నదికి, తులారాశిలో ఉన్నప్పుడు కావేరి నదికి, వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు తామ్రపర్ణి నదికి, ధనూరాశిలో ఉన్నప్పుడు బ్రహ్మపుత్రకు, మకర రాశిలో ఉన్నప్పుడు తుంగభద్రా నదికి, కుంభ రాశిలో ఉన్నప్పుడు సింధు నదికి, మీన రాశిలో ఉన్నప్పుడు ప్రణీతా నదికి, పుష్కరాలు చెప్పబడ్డాయి. పుష్కరం అనగా జల స్వరూపం జలాది దేవతగా సమస్త తీర్థములకు నెలవై ఉండి తీర్థరాజు అను పేరుతో లోక కళ్యాణ కారకు డైనట్లు శాస్త్రములు తెలుపు తున్నాయి. పూర్వము తుందిలుడనే బ్రహ్మణోత్తముడు మహేశ్వరుని గూర్చి తపస్సు చేసి తన అష్ట-మూర్తులతో ఒకటైన జల స్వరూపముతో పుష్కరుడు అను నామముతో పరమ శివుని ఐక్యమై ఉండుటకు వరము పొంది, పరమే శ్వరుని సాయుజ్యము పొంది ఉండగా బ్రహ్మదేవుడు సృష్టిని శక్తివంతము చేయుటకై శివుని వరముతో ఆ పుష్కరుని స్వీకరించి, తన కమండలము నందు ఉంచుకొని సృష్టి కార్యం నిర్వహిస్తుండగా, బృహస్పతి బ్రహ్మను వేడుకొని ఆ పుష్కరుని తన వెంట ఉండుటకై వరమును కోరెను. గ్రహాధి పత్యమును, ముక్కోటి దేవతలకు గురువుగాను ఆపుష్కరుని సన్నిదిని శక్తి వంతుడై యుండునట్లు కొరుకొనగా పుష్కరుడు బ్రహ్మను వీడి రాకకు సమ్మతించక పోగా బ్రహ్మదేవుడు, ఆ పుష్కరుని కోరికపై ముక్కోటి దేవతలతో మూడున్నర కోట్ల తీర్థములతో, మహర్షులతో, ఆ పుష్కరుని వెంట ఉండి, బృహస్పతి, ఆయా రాసులలో (మేషాది రాసులలో) చరించు చున్నప్పుడు ఆయా నదులకు (మేషేచ – గంగా) అను సూత్రాను సారం పుష్కరాలు నిర్వహిస్తారు. ప్రతి నదికి ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పన్నెండు రోజులపాటు పుష్కరా లను ఎంతో వైభవంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా 2025 మే 15 నుంచి మే 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు నిర్వహిస్తారు. సరస్వతీ నది హిందూ పురాణాలలో ఒక ముఖ్యమైన నది. ఋగ్వేదంలో ఈ నదిని ఎంతో పవిత్రంగా కీర్తించారు. తూర్పున యమునా నది, పశ్చిమాన శతద్రూ నది దీనికి సరిహద్దులుగా ఉండేవి. అయితే, మహాభారత కాలానికి ఈ నది ఎండిపోయినట్లు చెబుతారు. ప్రస్తుతం సరస్వతి పేరుతో ఒక చిన్న నది ఘగ్గర్ నదికి ఉపనదిగా ప్రవహిస్తోంది. చాలా మంది పండితులు ప్రాచీన సరస్వతీ నది ఇదే అయి ఉండవచ్చని భావిస్తున్నారు. సరస్వతీ దేవి తొలుత నదీ దేవతగా ఆరాధింపబడి, తరువాత విద్యా, జ్ఞాన, సంగీత, కళల అధిదేవతగా గుర్తింపు పొందింది. హిందువులు సరస్వతీ నదిని అంతర్వాహినిగా భావిస్తారు. గంగా, యమునా నదుల



సంగమమైన త్రివేణి సంగమంలో సరస్వతి కూడా కలిసి ఉంటుందని విశ్వసిస్తారు. సరస్వతీ పుష్కరాల సమయంలో భక్తులు అనేక పవిత్ర కార్యకలాపాలలో పాల్గొంటారు. ధ్యానం చేయడం, సాంప్రదాయ ఆచారాలను పాటించడం, ప్రార్థనలు చేయడం, పవిత్ర స్నానాలు ఆచరించడం వంటివి ముఖ్యమైనవి. ఈ సమయంలో నదిలో స్నానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. 2025లో జరగబోయే సరస్వతీ పుష్కరాలు బద్రీనాథ్ సమీపంలోని మానా గ్రామంలో ముఖ్యంగా జరగనున్నాయి. ఇక్కడ ఈ నది అలకనంద నదిలో కలుస్తుంది. అలాగే ప్రయాగరాజ్ లో కూడా త్రివేణీ సంగమంలో పుష్కరాలు నిర్వహిస్తారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలో కూడా సరస్వతీ పుష్కరాలను నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరంలో ఈ పుష్కరాలు జరగనున్నాయి. కాళేశ్వర క్షేత్రానికి ఎంతో విశిష్టత ఉంది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమిస్తాయి. ఈ సంగమ స్థానంలోనే అంతర్వాహినిగా సరస్వతీ నది కూడా కలుస్తుందని నమ్ముతారు. అందుకే కాళేశ్వరాన్ని దక్షిణ కాశిగా పిలుస్తారు. ఇక్కడ శివలింగంతో పాటు యమలింగం కూడా ఉండటం విశేషం. పూర్వం యముడు మనుషుల పాపాలను తొలగించి వారికి ముక్తిని ప్రసాదించమని శివుడిని ప్రార్థించగా, శివుడు ఆ కోరికను మన్నించాడు. అందువల్ల ఇక్కడ ఒకే ప్రాణమట్టంపై రెండు లింగాలు కొలువై ఉన్నాయి. కాళేశ్వరంలో సరస్వతీ నది గుప్త కామినిగా ప్రవహిస్తుందని చెబుతారు. ఆలయంలో శివలింగంపై పోసిన నీరు, ఆ లింగంలోని నాసికా రంధ్రాల ద్వారా భూమార్గంలో ప్రవహించి గోదావరి, ప్రాణహిత నదులతో కలుస్తుంది. అందుకే ఇక్కడ సరస్వతీ పుష్కరాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. కాళేశ్వరం పెద్దల పిండ ప్రదానానికి కూడా ముఖ్యమైన క్షేత్రం. కాశీకి వెళ్లలేని వారు ఇక్కడ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. ఇది కాశీలో జరిపినంత పుణ్యప్రదమని విశ్వసిస్తారు. అలాగే, కాళేశ్వరంలో దక్షిణ భారతదేశం లోనే అరుదైన సరస్వతీ దేవి ఆలయాలలో ఒకటి ఉంది. మరొక అరుదైన సూర్య దేవాలయం కూడా ఇక్కడే కొలువై ఉండటం విశేషం. పచ్చని ప్రకృతి మధ్య నెలకొని ఉన్న ఈ క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. మొత్తం మీద, సరస్వతీ నదీ పుష్కరాలు ఒక పవిత్రమైన సందర్భం. ఇది నదీమాతకు కృతజ్ఞతలు తెలుపుకునే సమయం, ఆధ్యాత్మిక చింతనకు, పవిత్ర స్నానాలకు ప్రాధాన్యతనిచ్చే సమయం. కాళేశ్వరం వంటి క్షేత్రాలలో ఈ పుష్కరాలను నిర్వహించడం ఆ ప్రాంతానికి మరింత పవిత్రతను చేకూరుస్తుంది. భక్తులు ఈ సమయంలో పాల్గొని పుణ్యం పొందాలని ఆశిస్తారు. సరస్వతీ నది కేవలం ఒక నీటి ప్రవాహం కాదు, అది జ్ఞానానికి, వివేకానికి, పవిత్రతకు చిహ్నం. ఈ పుష్కరాల సమయంలో ఆ నదిలో స్నానం చేయడం ద్వారా భక్తులు తమ అంతరంగిక శు ద్ధిని పొందుతారని విశ్వసిస్తారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనడానికి భక్తులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివస్తారు. సరస్వతీ నదీ పుష్కరాలు ముక్తిని ప్రసాదించే ఒక గొప్ప అవకాశం.

........................

## సంపాదకీయం

# ఫ్రీ ట్రేడ్ భారత్‌కు నష్టదాయకం

అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్స్‌ల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడించడానికి ఉపయోగపడుతుంది. మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి. కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వా మికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యూసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి. సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా డాఎం స్వామినాథన్ కమిషన్ ఏర్పడింది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం. దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, పైనీర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవుతుంది. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం' అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే.

## చండూరు పోలీస్ డివిజన్ ఏర్పాటు, గట్టుప్పల్ పోలీస్ స్టేషన్కు

# ఎఫ్ఐఆర్ అథారిటీ వెంటనే కల్పించాలని రాష్ట్ర డిజిపి కి ఫోన్





మునుగోడు టౌన్ నుండి వయా దుబ్బకాలువ లక్ష్మీదేవి గూడెం రోడ్డును పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఈఈ కి ఫోన్

రేపటినుండి మండల కేంద్రాలలో ఉన్న కరెంటు సమస్యలను గుర్తించాలి

మునుగోడు క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో సమావేశంలో మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, సూర్య ప్రతినిధి:** మునుగోడు నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో నెలకొని ఉన్న కరెంటు సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వాలని స్థానిక ముఖ్య నాయకులను ఆదేశించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. నిన్న విద్యుత్ శాఖ సీఎం డి ముషారఫ్ తో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి సమావేశమైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని వున్న కరెంటు సమస్యలు తీర్చాలని కోరారు.. తక్షణమే మండల కేంద్రాలలో ఉన్న కరెంటు ఇబ్బందులను వెంటనే గుర్తించి నివేదిక ఇవ్వాలని వెను వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా మన్నారు... వివిధ శు భకార్యాలకు హాజరవ్వడానికి మును గోడు వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాల యంలో మునుగోడును సర్వతో ముఖాభివృద్ధి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను స్థానిక నాయకులతో చర్చించారు... ఈ సందర్భంగా మునుగోడు టౌన్ నుండి దుబ్బకాలువకు వెళ్లే రోడ్డు పూర్తికాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పంచాయతీరాజ్ డిఇ, ఈఈ లతో మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. గట్టుప్పల్ మండల కేంద్రం లో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేసే అథారిటీ ఇంకా రాలేదని గట్టుపల్ కు చెందిన నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో... వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు... వెంటనే రాష్ట్ర డిజిపి జితేందర్ తో ఫోన్లో మాట్లాడి గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ ని పూర్తిస్థాయిలో ఎఫ్ఐఆర్ అథారిటీ కల్పించాలని, చండూరు రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ ఇంకా పోలీసు డివిజన్ కాలేదని( డి.ఎస్.పి ) వెంటనే పోలీస్ డివిజన్ ఏర్పాటుచేసి డీఎస్పీ పోస్టును మంజూరు చేయాలని కోరారు... వెంటనే నివేదిక తెప్పించుకొని పరిశీలించి పూర్తి చేస్తామని డిజిపి ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి హామీ ఇచ్చారు...

# కోహెడలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన





**తుర్కయంజాల్, సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. సర్వే నెంబర్ 951, 952లోని లే అవుట్‌ను పరిశీలించారు. సమ్మిరెడ్డి బాల్ రెడ్డి అనే వ్యక్తి తమ ప్లాట్లను ఆక్రమించి, రహదారులపై అడ్డుగోడలు కట్టారని లే అవుట్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిపిన హైడ్రా అధికారులు ఆక్రమణలు నిజమేనని తేల్చారు. బాల్ రెడ్డికి చెందిన ఫాంహౌస్ ప్రహరీ, ఫెన్సింగ్ గతంలోనే కూల్చివేశారు. అయితే బుధవారం రోజున హైడ్రా కమిషనర్ స్వయంగా రాజాజీ నగర్ లే అవుట్ కు వచ్చి అక్రమాలను పరిశీలించారు. రోడ్లు, పార్కు స్థలంలో మళ్లీ నిర్మించిన కట్టడాలను తొలగించారు. సమ్మిరెడ్డి బాల్ రెడ్డిపై హైడ్రా కమిషనర్ కు ప్లాట్ల ఓనర్లు ఫిర్యాదు చేశారు. సమగ్ర విచారణ జరిపి నిందితులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం చెరువు ముంపు ప్రాంతాలను రంగనాథ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, హైడ్రా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పోలీస్ అధికారిగా కానిస్టేబుల్

**సూర్య(మర్రిగూడ):–** ఉత్తమ గ్రామ పోలీసు అధికారిగా తొడిమె గీత ఎంపికయ్యారు.. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా బుధవారం, ఎస్పీ కార్యాలయంలో ఆమె రివార్డ్ అందుకున్నారు.. జిల్లాలోని పెద్దవూర మండలం, చాలకుర్తి గ్రామానికి చెందిన తొడిమె గీత, 2024 సంవత్సరంలో కానిస్టేబుల్ గా ఉద్యోగం సంపాదించారు.. మొదటి పోస్టింగ్ లోనే ఆమె మర్రిగూడ పోలీస్ స్టేషన్ నందు విధుల్లో చేరారు. ఉద్యోగం పొందిన సంవత్సర కాలంలోనే, గీత ఉత్తమ ప్రతిభ కనబరచటంతో, జిల్లా ఎస్పీ గీతను అభినందించారు.. గీత దామరభీమనపల్లి గ్రామ పోలీస్ గా ఉన్నారు.. ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా, ఎస్పీ కార్యాలయంలో రివార్డును అందుకున్న గీతను మండల ప్రజలు అభినందించారు.. తన పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న గీతకు, ఎస్పీ చేతుల మీదుగా రివార్డ్ అందుకోవటం సంతోషకరంగా ఉందని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి అన్నారు.. భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకుంటూ, ప్రజలకు సేవలు అందించాలన్నారు.. పోలీస్ డిపార్ట్మెంట్ లో నిజాయితీకి, పడిన కష్టానికి ప్రతిఫలం తప్పకుండా ఉంటుందని వారన్నారు.. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ, ఉద్యోగం వచ్చిన మొదట్లోనే



రివార్డు రావటం తనకు సంతోషకరంగా ఉందని, ఈ రివార్డును తన మొదటి విజయంగా భావిస్తున్నానని, తన శ్రమను గుర్తించిన జిల్లా ఎస్పీకి, తనకు సలహాలు సూచనలు ఇచ్చి వెన్నంటే ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ కి, ఎస్ఐ కి గీత కృతజ్ఞతలు తెలిపారు..

## మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉయ్యాల కార్యక్రమం..



**సూర్య(మర్రిగూడ):–** తల్లిదండ్రులు వద్దనుకునే పిల్లల సంరక్షణ కోసం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉయ్యాల ఏర్పాటు చేసి పిల్లలను కాపాడే కార్యక్రమం చేపట్టింది ప్రభుత్వం.. ఈ సందర్భంగా మర్రిగూడ ఏరియా ఆసుపత్రిలో, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉయ్యాలను ఏర్పాటు చేశారు అధికారులు.. అప్పుడే పుట్టిన శిశువులను సంరక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళ శిశు సంక్షేమ అధికారులు ఊయల/ క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.. ఇటీవల కాలంలో తల్లిదండ్రులు తమకు భారంగా భావించిన శిశువులను, అనారోగ్యంతో జన్మించిన శిశువులను, ఇతర కారణాలతో, సమాజానికి భయపడి, మరి కొంతమంది తమకు జన్మించిన శిశువులను చెట్ల పొదల్లో, మురికి కాలువల్లో, వదిలేసి చేతులు దులుపుకుంటున్నారని, అలా వదిలి వెయ్యబడ్డ చాలామంది శిశువుల ప్రాణాలు పోతున్నాయని, ఇలాంటి పరిస్థితులను గుర్తించి ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అధికారులు అన్నారు.. కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకం కింద, దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉయ్యాలను ఏర్పాటు చేసి, తల్లిదండ్రులకు భారంగా భావించిన శిశువులను సంరక్షించేందుకు నిర్ణయం తీసుకుంది.. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సక్కుబాయి, సూపర్వైజర్ యశోద, మర్రిగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శంకర్ నాయక్, బాలల సంక్షేమ సమితి సభ్యుడు ఈద భాస్కర్, డాక్టర్ షాలిని, ఆర్ తేజస్విని, ఎన్.రేవతి, బాలల పరిరక్షణ విభాగం నల్గొండ సోషల్ వర్కర్ ఐ.రాము, అంగన్వాడీ టీచర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు..

## అధికార పార్టీ నాయకులు కటౌట్లు కడితే నిబంధనలు వర్తించవా

బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేష్ కురుమ



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగజేసి సర్వీస్ రోడ్ నే ఆక్రమించి కటౌట్లు వేస్తే అధికారులకు కనబడుట లేదా ట్రాఫిక్ నిబంధనలు వీళ్లకు వర్తించవా అంటూ మైలార్దేవ్పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేష్ కురుమ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. రోడ్డు పక్కన వెహికల్ ఆపితే చాలు చాలాను వేసే ట్రాఫిక్ అధికారులు మరి అధికార పార్టీ వారు రోడ్డునే ఆక్రమించుకొని కటౌట్లు వేస్తే చూసి చూడనట్లు ఉంటారా అంటూ మండిపడ్డారు. అదే వేరే పార్టీకి సంబంధించిన బ్యానర్లు గాని కటౌట్లు గాని ఒక్కరోజులోనే తొలగించే అధికారులు మరి కాంగ్రెస్ పార్టీవి నిలువెత్తు కటౌట్లు రోడ్డును ఆక్రమించి వేస్తే వారికి నిబంధనలు వర్తించవా అని నిలదీశారు. ఇతర పార్టీలవి తొలగించినట్లే అధికార పార్టీవి కూడా తొలగించి వృత్తి ధర్మాన్ని ప్రదర్శించాలని అధికారులను కోరారు.

## కొత్తకుర్మ సత్తయ్య ఆకస్మిక తనిఖీ

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యల పరిష్కారానికి ఆదేశం

తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య





**తుర్కయంజాల్, సూర్య:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తొర్రూరు, గోరెల్లి, బండ రవీర్యాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఏర్పడిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, రైతులకు ప్రోత్సాహకంగా సన్న వోడ్లకి ప్రతి టోన్నుకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు.తనిఖీ అనంతరం రైతులతో సమావేశమై, రైస్ మిల్లర్ల యాజమాన్యంతో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## టీయూడబ్ల్యూజే 143 మర్రిగూడ మండలం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**సూర్య(మర్రిగూడ):–** టీయూడబ్ల్యూజే 143 నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ సూచనల మేరకు, మునుగోడు నియోజకవర్గం పరిధిలోని మర్రిగూడ మండలంలో నూతన కార్యవర్గాన్ని, జిల్లా కార్యదర్శి నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం నేతృత్వంలో, ఏకగ్రీవంగా పాత్రికేయులంతా కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు.. మర్రిగూడ మండల నూతన అధ్యక్షులుగా వడ్డే రమేష్(సాక్షి) ఉపాధ్యక్షులుగా కొంపల్లి నాగరాజు (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా గుణగంటి యాదయ్య గౌడ్(మనతెలంగాణ) సంయుక్త కార్యదర్శిగా కుక్కల వెంకటేష్(మనం) సహాయ కార్యదర్శి ఏర్పుల శ్రీశైలం (నవతెలంగాణ)ప్రచార కార్యదర్శిగా తుప్పరి రఘు (క్రైమ్ మిర్రర్)కోశాధికారిగా ఎండి అబ్దుల్ రజాక్(జనం సాక్షి)ఎన్నికైనట్లు గాలెంక గురుపాదం ఒక ప్రకటనలో తెలిపారు.. టీయూడబ్ల్యూజే–143 మర్రిగూడ మండల నూతన కార్యవర్గ సభ్యులుగా గొట్టిముక్కల ప్రకాష్, ఈద అర్నాల్, లఫంగి మహేందర్లు ఎన్నికయ్యారు.. మర్రిగూడ మండలం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన కమిటీని, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం శాలువాలు కప్పి అభినందించారు.. జిల్లా కార్యదర్శి, నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికై మొట్ట మొదటిసారి మర్రిగూడ మండలానికి వచ్చిన గాలెంక గురుపాదాన్ని మండల నూతన కార్యవర్గం శాలువాలు కప్పి అభినందించారు..టియుడబ్యజే –143 నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ తమపై పెంచుకున్న నమ్మకానికి గాలెంక గురుపాదం, మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులు వడ్డే రమేష్, గుణగంటి యాదయ్య గౌడ్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. తమపై నమ్మకంతో ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.. యూనియన్ బలోపేతానికి, జర్నలిస్ట్ ల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు..

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర్, సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని చెందిన భూపని సంజీవ– చేన్నమ్మ దంపతుల కుమారుడు మల్లేష్– అర్చన( పూజ) నూతన దంపతుల వివాహం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సుర్వి దయాకర్ గౌడ్, భూపని బలరాం, నరసింహ, ఈసం శివకుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహ్మదాబాద్ టిడిపి గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నిక



**సంస్థాన్ నారాయణపూర్, సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల మహ్మదాబాద్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల కమిటీ పరిశీలకులుగా భువనగిరి పార్లమెంట్ ఎలక్షన్ కమిటీ పరిశీలకులు,శ్రీ గుమ్మడి అంజిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కమిటీ నెంబర్లు శ్రీపతి రామ్ రెడ్డి , కొలను వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుందారపు యాదయ్య , మాజీ తెలుగు రైతు అధ్యక్షులు సామరామరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో సమస్యలు తలెత్తకుండా చర్యలు





మున్సిపల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

**గండిపేట్, సూర్య ప్రతినిధి :** మణికొండ మున్సిపాలిటీని సమస్యలు లేకుండా తీర్చిదిద్దడంలో బీఆర్ఎస్ పార్టీ చొరవ చూపడం జరుగుతుందని మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 4, పక్కన ఉన్న రోడ్లలోని స్థానికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. సెక్టార్ వన్ డి బ్లాక్ రోడ్ నెంబర్ 4 లో పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని, ఈ నిర్మించాల్సిన రోడ్డు పక్కన చెత్త కుప్పలు దర్శనమిస్తున్నట్లు తెలిపారు. అల్కాపూర్ టౌన్షిప్ నుంచి నార్సింగి రోడ్డు, సాయి గౌతమ్ కాలనీల మీదుగా పుప్పాలగూడ రోడ్లు చాలా కాలం నుంచి అందుబాటులోకి రాని కారణంగా అల్కాపూర్ టౌన్షిప్ నుంచి వచ్చే ట్రాఫిక్కు సరైన రోడ్డు మార్గం లేక స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు వివరించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర డిఫెన్స్ డిపార్ట్మెంట్ తో హెచ్ఆర్డీసిఎల్ ద్వారా ఈ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుకున్నట్లు వెల్లడించారు. వీధి కుక్కల బెడద స్థానికంగా ఎక్కువగా ఉందని వివరించారు. ఇప్పటికే పలుమార్లు మణికొండ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఈ సమస్య గురించి తీసుకువచ్చారు. అంతేకాదు వీధి కుక్కల సంరక్షణ కోసం వాటికి షెల్టర్ హొమ్స్ నిర్మించాలని కోరినట్లు తెలిపారు. ఒకపక్క ప్రభుత్వ ఖాళీ స్థలాలు అన్యాకాంతమై పోతుంటే రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ ఖాళీ స్థలాలను ప్రజా ఉపయోగాలకు వాడకుండా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. కావున అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అల్కాపూర్ టౌన్షిప్ వాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న విషయాన్ని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీద నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, సంఘం శ్రీకాంత్, భానుచందర్, ఆరిఫ్ మహమ్మద్, బొడ్డు శ్రీధర్, షైక్ ఆరిఫ్, సుమనళిని, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమాలను సహించేది లేదు





హైడ్రా కమిషనర్ రంగనాథ్

**గండిపేట్, సూర్య ప్రతినిధి :** ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమాలను సహించేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని డాలర్ హిల్స్ కాలనీలో స్థానికుల ఫిర్యాదు చేశారు. డాలర్ హిల్స్ లోని 3 ఎకరాల పార్క్ కబ్జాకు గురైందని డాలర్ హిల్స్ స్థానికులు అధ్యక్షులు విజయ్ ఫిర్యాదు చేయడంతో బుధవారం హైడ్రా కమిషనర్ పర్యటించారు. బుధవారం పార్కు స్థలం కబ్జా అయిన ప్రాంతాన్ని రంగనాథ్ సందర్శించారు. అనంతరం నిర్మాణదారులు మాట్లాడుతూ.. 2001 లో డాలర్ హిల్స్ లే అవుట్ క్యాన్సిల్ అయ్యిందని గుర్తు చేశారు. ఐదు సంవత్సరాల 2006 లో 9.12 ఎకరాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. తాము ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని వివరించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఇరు వర్గాల మధ్య ఉన్న డాక్యుమెంట్స్ పరిశీలించి, మీటింగ్ ఏర్పాటు చేసి అనంతరం సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# భూపాల్ ఆర్టీఐ కమిషనర్గా నియమితులు కావడం హర్షణీయం





తెలంగాణ పద్మశాలిసంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ నేత


**గండిపేట్, సూర్య ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్కు కమిషనర్ గా భూపాల్ నియమితులు కావడం సంతోషంగా ఉందని తెలంగాణ పద్మశాలిసంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ నేత అన్నారు. ఆర్టీఐ కమిషనర్ గా నూతనంగా నియమితులైన భూపాల్ రాజేంద్రనగర్ నివాసి అడ్వకేట్ దేశాల భూపాల్ను బుధవారం ఆయన నివాసంలో పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. మైలార్ దేవ్పల్లి డివిజన్ నుండి వచ్చిన సహాయ కార్యదర్శులు కాశీగారి యాదగిరి నేత, దొంత రాజు నేత, ప్రచార కార్యదర్శి రాపోలు సత్యయ్య నేత, రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు కొంపల్లి జగదీష్ నేత, రాష్ట్ర నాయకులు బిర్రు రాధకృష్ణ నేత, కేంచే శ్రీకాంత్, మరియు రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి నేత భూపాల్ను శాలువాతో ఆప్యాయంగా సత్కరించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ.. ప్రజలకు సమాచార హక్కు అందించడంలో నా పాత్రను నిబద్ధతతో నిర్వర్తిస్తాను. ప్రజా సంక్షేమం కోసమే ఈ పదవిని వినియోగిస్తానని పేర్కొన్నారు. సంఘ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ నేత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్కు భూపాల్ కమిషనర్గా నియమితులవడం సామాజిక వర్గానికి గర్వకారణమన్నారు. ఆయన న్యాయవాదిగా సామాజిక న్యాయం కోసం ఎన్నో సంవత్సరాలుగా పనిచేశారని గుర్తు చేశారు. ఈ పదవిలో కూడా ప్రజల సమస్యలు పరిష్కరించేలా, వారికి న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్


**జగిత్యాల :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని స్పీడ్ అప్ వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం జగిత్యాల, జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ ఏఎంసీ , మోరపల్లి,బాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు ఉండాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు , రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జగిత్యాల

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్



**సంస్థాన్ నారాయణపుర్, సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం జనగాం గ్రామానికి చెందిన చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు సోదరుడు లోడే రాజు వివాహ వేడుక ఎంబాయి గ్రామానికి చెందిన మనీషా తో హైదరాబాదు యం. ఈ.రెడ్డి గార్డెన్ లో జరిగింది.ఇట్టి వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి నరేష్ గౌడ్, పొలగోని వెంకటేశం, మహమ్మద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వాహణకు చొరవ - కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర







**గండిపేట్, సూర్య ప్రతినిధి :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలు పారిశుధ్య నిర్వాహణకు సహకరించాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. కార్పోరేషన్ సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఆపరేటర్స్ తో మేకనైస్డ్ అండర్ డ్రైనేజ్ క్లినింగ్ మాత్రమే జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు కార్పోరేషన్ లో పారిశుద్ధ్య నిర్వాహణకు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సురేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో మౌలిక సదుపాయాలను పెంపొందించాలి

మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్ స్పష్టం



**గండిపేట్, సూర్య ప్రతినిధి :** ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్ స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వివరించారు. బుధవారం గౌలిదొడ్డి గ్రామం కేశవనగర్ కాలనీ గౌలిదొడ్డి గ్రామం కేశవనగర్ కాలనీ ఎల్లమ్మ టెంపుల్ కమిటీ సభ్యులకు రూ.లక్ష విరాళాన్ని నాగేష్ యాదవ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**నల్గొండ :** ధాన్యం సేకరణలో జాప్యం జరగకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ లు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశేర్లపల్లి లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకర్స్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ లారీల సమస్య ఉందని తెలుసుకొని ప్రతిరోజు ఆరు లారీలు ఏర్పాటు చేసి వచ్చిన దానాన్ని వచ్చినట్లే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె ధాన్యం తేమ శాతాన్ని, సౌకర్యాలను, తాలు, తరుగును పరిశీలించారు.

# డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచే ఈజీ ఎక్సర్‌సైజెస్!



మధుమేహం, డయాబెటిక్, షుగర్.. పేరు ఏదైనా సరే ఇప్పుడు ఇది ఒక సాధారణ అనారోగ్య సమస్యగా మారిపోయింది. ప్రతి పది మందిలో సుమారు 8 మంది రక్తంలో చక్కెర వ్యాధితో ఇబ్బందిపడుతున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా మధుమేహం చాప కింద నీరులా చాలా మందిని వెంటాడుతోంది. షుగర్ బాధితులు ఏది తినాలన్నా భయపడాల్సిన పరిస్థితి. ఎందుకంటే.. శరీరంలో షుగర్ లెవల్స్ పెరిగితే అది తీవ్ర అనారోగ్యానికి దారి తీస్తుంది. అందుకే డయాబెటిక్ బాధితులు సమతుల్య జీవనశైలి పాటింటాలి. పోషకాహారం తీసుకోవాలి, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ.. రోజూ మెడిసిన్ తీసుకోవాల్సి ఉంటుంది.

వాకింగ్: డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో వాకింగ్ ఎంతో దోహదం చేస్తుంది. రెగ్యులర్ గా వాకింగ్ చేయడం వలన గుండె పనితీరు మెరుగవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. పైగా వాకింగ్ అనేది చాలా సులభమైన ఎక్సర్‌సైజ్. వాకింగ్ చేయడానికి ఎలాంటి సాధనాలు అవసరం లేదు. ఎక్కువగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. ఇది కండరాలను స్ట్రాంగ్‌గా చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది.


స్ట్రెంత్ ట్రైనింగ్: స్ట్రెంత్ ట్రైనింగ్ వలన కండరాలు బలంగా ఉంటాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపర్చడంలో ఇది ఎంతో దోహదం చేస్తుంది. శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. స్ట్రెంత్ ట్రెయినింగ్ లేదా రెసిస్టెన్స్ ట్రెయినింగ్ అంటే వెయిట్స్‌ని లిఫ్ట్ చేయడం. రెగ్యులర్‌గా వెయిట్ ట్రెయినింగ్ చేసే వాళ్ళకి హార్ట్ డిసీజ్, కాన్సర్ డెవలప్ అయ్యే రిస్క్ తక్కువగా ఉంటుందట.

స్విమ్మింగ్: ఇది ఒక అద్భుతమైన ఏరోబిక్ వ్యాయామం. ఇది మొత్తం శరీరానికి ఒకేసారి ఎక్సర్ సైజ్ అవుతుంది. అందుకే ఈత ఒక ఫుల్ బాడీ వర్కౌట్ అంటారు.. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. దీని వలన గుండె పనితీరు మెరుగవుతుంది. ఈత కొట్టడం వల్ల శరీర కండరాలు బలపడతాయి. మీ శరీర ఫిట్‌నెస్ మెరుగుపడుతుంది. ఇది బరువును నియంత్రించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది.

సైక్లింగ్: సైక్లింగ్ చేయడం వలన గుండె పనితీరు మెరుగవుతుంది, కాళ్లు ధృడంగా ఉంటాయి. బ్లడ్ షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో ఇది ఎంతో దోహదం చేస్తుంది. సైకిల్ తొక్కడం వల్ల ఎముకలు, కండరాలు బలోపేతం అవుతాయి. నెలసరి నొప్పులు తగ్గుతాయి. కీళ్ల నొప్పులను తగ్గించడం, ఆర్థరైటిస్ వంటి సమస్యలను తగ్గించడం సైకిల్ తొక్కడం వల్ల కలిగే ఉపయోగాలు.

యోగా: యోగా చేయడం వలన ఫ్లెక్సిబిలిటీ మెరుగవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగవుతాయి. యోగా చేయడం వల్ల శరీరానికి నూతనోత్సాహం కలుగుతుంది. ఒత్తిడిని తగ్గించి ప్రశాంతంగా వుండేట్లు చేస్తుంది. యోగా చేయడం వల్ల రక్తపోటు కూడా అదుపులో వుంటుంది. ఆరోగ్యకరమైన జీవితానికి యోగా ఎంతో సహాయపడుతుంది.

# భోజనం తర్వాత రోజు రెండు యాలకులు తింటే..!



యాలకులు భారతీయ వంటకాలలో అత్యంత విరివిగా ఉపయోగించే సుగంధ ద్రవ్యాలలో ఒకటి. యాలకులు రుచికరమైనవి మాత్రమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. ప్రతి రోజూ రెండు యాలకులు తినడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్యకరమైన లాభాలు అందవచ్చు. యాలకులు యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, మరియు డిటాక్సిఫైయింగ్ లక్షణాలు కలిగి ఉండటం వల్ల శరీరాన్ని రక్షించడంలో మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యాలకులలో ఉన్నటువంటి ఆల్కలైన్ ప్రభావం వలన ఎసిడిటీ తగ్గుతుంది, ఛాతిలో నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు, యాలకులలో పుష్కలంగా ఉంటాయి. దీని వలన కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి,గుండె పనితీరు మెరుగవుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. యాలకులను రెగ్యులర్‌గా తీసుకోవడం వలన కేలరీలు కరిగిపోతాయి, జీర్ణశక్తి పెరుగుతుంది. శరీర బరువు నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు యాలకులలో సమృద్ధిగా ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. భోజనం తర్వాత యాలకులు నమలడం వలన నరాలకు మంచి విశ్రాంతి లభిస్తుంది, ఒత్తిడి తగ్గుతుంది. దీని వల మంచి నిద్ర కలుగుతుంది. యాలకులలోని యాంటీమైక్రోబాక్టీరియల్ గుణాల వలన ఓరల్ బాక్టిరీయాతో పోరాడే శక్తి లభిస్తుంది, దీని వలన తాజా శ్వాస లభిస్తుంది. యాలకులు తినడం వల్ల మూడ్ మెరుగుపడుతుంది. యాలకులు శరీర జీవక్రియలను నెమ్మదిగా పెంచుతాయి. రోజు రెండు యాలకులు తినడం వలన జీర్ణ ఎంజైముల ఉత్పత్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో ఉండే థర్మోజెనిక్ గుణాలు శరీరంలో క్యాలరీలను సమర్థంగా కరిగించేస్తాయి. రాత్రివేళ యాలకులు తింటే బరువు తగ్గడానికి దోహదపడతాయి. యాలకులు చర్మం, జుట్టు విషయంలోనూ మేలుచేస్తాయి. వీటిలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో చర్మం మెరిసేలా కాంతివంతంగా తయారవుతుంది. యాంటి బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలపై పోరాడతాయి. యాలకుల్లో ఉండే పోషకాలు జుట్టును బలంగా చేస్తాయి. చుండ్రును నివారిస్తాయి.

# గుమ్మడికాయ బెనిఫిట్స్ తెలిస్తే అస్సలు వదలరు!



గుమ్మడికాయ ఈ పేరు చెప్పగానే చాలా మందికి దిష్టి కోసం వాడుతారని గుర్తుకు వస్తుంది. చాలా మంది ఈ గుమ్మడి కాయను గుమ్మానికి వేలాడదీస్తుంటారు. అలాగే కొందరు వడియాలు, హల్వ వంటివి తయారు చేస్తుంటారు. అయితే, ఈ గుమ్మడి కాయ తినటం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడానికి బూడిద గుమ్మడికాయ అద్భుతంగా పనిచేస్తుంది.గుమ్మడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వివిధ రకాల సమస్యలను సులువుగా తొలగిస్తుంది. గుమ్మడికాయలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వలన జీర్ణశక్తి పెరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. గుమ్మడికాయలో కేలరీలు తక్కువగా, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వలన శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. గుమ్మడికాయను తరచూ డైట్‌లో చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుమ్మడికాయలో విటమిన్లు ఎ,సి, ఈ, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. గుమ్మడికాయలో విటమిన్ ఎ కంటెంట్ అధికంగా ఉంటుంది. దీని వలన కంటి ఆరోగ్యం మెరుగవుతుంది, వయస్సు సంబంధిత కంటి సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్లు గుమ్మడికాయలో అధికంగా ఉంటాయి. దీని వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫైబర్, పొటాషియం మరియు విటమిన్ సి కంటెంట్ గుమ్మడికాయలో అధికంగా ఉంటుంది. దీని వలన గుండె పనితీరు మెరుగవుతుంది, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుమ్మడికాయలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటీన్ ఎక్కువగా ఉంటాయి. గుమ్మడికాయ తినడం వల్ల కణాల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుమ్మడికాయను తినడం వల్ల సెరోటోనిన్, మెలటోనిన్ ఉత్పత్తి అవుతాయి. ఇవి నిద్ర నాణ్యతను పెంచుతాయి. గుమ్మడికాయ తింటే నిద్రలేమి ఉండదు. గుమ్మడికాయలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సాయపడతాయి. గుమ్మడికాయలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్స్ నుంచి దూరంగా ఉంచుతుంది. గుమ్మడికాయ తింటే చర్మం ముడతలు తగ్గుతాయి.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్యం..

# రోజూ పరగడుపున తీసుకోవడం మర్చిపోకండి!



పసుపు నెయ్యి కలిపి తినడం వల్ల ఎన్ని లాభాలో తెలుసా..? పసుపును ఈ ఒక్క వస్తువుతో ఖాళీ కడుపుతో తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. మనం ఉదయం ఖాళీ కడుపుతో తీసుకునే కొన్ని ఆహారాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పసుపు రుచికి మాత్రమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే నెయ్యి వంటలకు రుచిని ఇస్తుంది. ఈ రెండింటినీ కలిపి ప్రతి రోజు ఖాళీ కడుపుతో తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మేలు. ఉదయం ఒక చెంచా నెయ్యి, కొంత సేంద్రీయ పసుపుతో రోజును ప్రారంభించడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. నెయ్యి జీర్ణవ్యవస్థను మెరుగ్గా ఉంచుతుంది. కడుపులోని లోపలి పొరను రక్షిస్తుంది. ఇది పిత్తరసం ఉత్పత్తిని పెంచుతుంది. పసుపు ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం సమస్యలు తగ్గుతాయి. చాలా మందికి కీళ్ల నొప్పులు సాధారణ సమస్యగా మారాయి. దీనికి సహజమైన పరిష్కారంగా నెయ్యి, పసుపు మిశ్రమం ఉపయోగపడుతుంది. ఈ మిశ్రమం కీళ్ల మధ్య ఏర్పడే ఘర్షణను తగ్గించి నొప్పిని తక్కువ చేస్తుంది. నెయ్యి సహజ నూనెలా పనిచేసి కీళ్ల కదలికను సులభతరం చేస్తుంది. అంతేకాకుండా నెయ్యి ద్వారా విటమిన్ డీ శరీరంలో బాగా శోషించబడుతుంది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ గుణం కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీని వల్ల శరీరంలోని వాపు తగ్గి కీళ్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీర శ్రమ తక్కువగా ఉండటం, పోషకాహార లోపం వల్ల ఎముకలు బలహీనంగా మారుతాయి. దీనివల్ల అంతర్గతంగా మంటలు పెరుగుతాయి. ఈ సమయంలో ఖాళీ కడుపుతో నెయ్యి పసుపు మిశ్రమం తినడం వల్ల మంటలు తగ్గుతాయి. ఇందులో బ్యూటిరేట్ అనే ఫ్యాటీ యాసిడ్ మంటను నియంత్రిస్తుంది. పసుపులోని కర్కుమిన్ శరీర అవయవాలలో ఏర్పడే ఇన్ఫ్లమేటరీ కణాల ఉత్పత్తిని తగ్గిస్తుంది. పసుపు, నెయ్యితో కలిపి తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. నెయ్యిలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది శ్లేష్మ పొరలను రక్షిస్తుంది. పసుపు యాంటీవైరల్, యాంటీబాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలతో రోగాల నుండి రక్షణ కలిగిస్తుంది. నెయ్యి, పసుపు కలయిక నాడీ వ్యవస్థపై ప్రశాంతంగా పనిచేస్తుంది. నెయ్యిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం సెరోటోనిన్‌గా మారి నిద్ర నియంత్రణలో సహాయపడుతుంది. అలాగే, పసుపులో ఉండే కర్కుమిన్ మెదడులో ఏర్పడే వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ రెండింటి కలయిక శరీరాన్ని ప్రశాంతంగా ఉంచి నాణ్యమైన నిద్రకు తోడ్పడుతుంది.

# చూయింగ్ గమ్ నమిలే అలవాటుందా..?



ఈ రోజుల్లో చాలా మంది చూయింగ్ గమ్ నమలడం అలవాటు చేసుకుంటున్నారు.. కానీ దానిని నమలడం ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో మీకు తెలుసా..? అవును.. ఇది ప్లాస్టిక్ లాగానే సింథటిక్ పదార్థాలను కలిగి ఉంటుంది. అయితే, వాటిని తినడానికి సురక్షితమైనవిగా భావిస్తారు.. వాటిని మింగకూడదు. ఇవి నమలడానికి మాత్రమే తయారు చేయబడ్డాయని నిపుణులు చెబుతున్నారు.

చూయింగ్ గమ్.. ఈ రోజుల్లో గమ్‌ను చాలా మంది నమలడానికి ఇష్టపడతున్నారు. ఇది ఓ రొటీన్ అలవాటు కూడా.. కొంతమందికి ఇది మౌత్ ఫ్రెషనర్.. మరికొందరికి ఇది తీపిని కలిగిస్తుంది.. కానీ మీకు కూడా చూయింగ్ గమ్ నమలడం అలవాటు ఉంటే జాగ్రత్తగా ఉండాలంటున్నారు వైద్య నిపుణులు.. చూయింగ్ గమ్ తినడం ఆరోగ్యానికి హానికరమని పేర్కొంటున్నారు. ఇది ప్లాస్టిక్ లాగానే సింథటిక్ పదార్థాలను కలిగి ఉంటుంది. అయితే, దీనిని చాలా మంది సురక్షితమైనవిగా భావిస్తారు.. కానీ.. దాని సారాన్ని మింగకూడదు. ఇవి నమలడానికి మాత్రమే తయారు చేయబడ్డాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి చూయింగ్ గమ్ ఒక సాగే, జిగురు పదార్థం.. నమలడానికి రూపొందించబడింది. కానీ మ్రింగడానికి కాదు. ఆధునిక చూయింగ్ గమ్.. గమ్ బేస్, స్వీటెనర్లు, రుచులు.. రంగులతో కూడి ఉంటుంది. ఇది మరింత హానికరం.



## యూత్‌ని ఆకట్టుకునేలా 'వర్జిన్ బాయ్స్' టీజర్

'వర్జిన్ బాయ్స్' టీజర్ విడుదలైంది. గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీలో శ్రీహాన్, రోనీత్, జెన్నిఫర్, అన్షుల, సుజిత్ కుమార్, అభిలాష్‌లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దయానంద్ దర్శకత్వంలో రాజా దరపునేని నిర్మాణంలో రాజ్‌గురు ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందింది. టీజర్‌లో యూత్‌ఫుల్ ఎనర్జీ, కలర్‌ఫుల్ విజువల్స్, ఫ్రెష్ వైబ్స్ ఆకట్టుకుంటున్నాయి. స్మరణ్ సాయి సంగీతం టీజర్‌కు జోష్‌ను జోడించగా, వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఎనర్జిటిక్‌గా ఉంది. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ టీజర్‌ను క్రిస్పీగా, ఆకర్షణీయంగా మలిచింది. గీతానంద్, మిత్రా శర్మ కెమిస్ట్రీ టీజర్‌లో హైలైట్‌గా నిలుస్తుంది. హాస్యం, రొమాన్స్, ఎమోషన్స్‌తో నిండిన ఈ కథ ఆధునిక రిలేషన్‌షిప్స్‌ను సరికొత్త శైలిలో చూపించనుంది. బిగ్ బాస్ ఫేమ్ శ్రీహాన్ కామెడీ టైమింగ్, క్యారెక్టర్ టీజర్‌లో సందడి చేస్తున్నాయి, ఇంకా ఎక్కువ ఫన్‌ను సినిమాలో ఆశించవచ్చని తెలుస్తోంది. డైలాగ్స్, సీన్స్‌లో ఫన్ ఎలిమెంట్స్ యూత్‌ను ఆకర్షిస్తున్నాయి. ఈ సమ్మర్‌లో 'వర్జిన్ బాయ్స్' థియేటర్లలో యూత్‌ను అలరించే ఫుల్ ఎంటర్‌టైనర్‌గా నిలవనుందని మేకర్స్ ధీమాగా ఉన్నారు. నిర్మాత రాజా దరపునేని మాట్లాడుతూ, "'వర్జిన్ బాయ్స్' యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. గతంలో వచ్చిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్స్‌ను మించేలా, రొటీన్‌కు భిన్నంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. యూత్ ఈ సినిమాతో తప్పకుండా రిలేట్ అవుతారు," అని అన్నారు.



## మన వ్యతిరేక దేశాలకు వెళ్లకండి

### హీరో నిఖిల్ సిద్ధార్థ

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ప్రస్తుతం స్వయంభూ మూవీలో నటిస్తున్నారు. ఈ మూవీలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే నిఖిల్ తాజాగా చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ అదేంటో చూసేద్దాం. ఇండియా–పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో నిఖిల్ సిద్ధార్థ్ ట్వీట్ చేశారు. పాక్‌కు మద్దతుగా టర్కీ నిలవడంపై నిఖిల్ ఫైరయ్యారు. ఇకపై ఎవరూ కూడా టర్కీని సందర్శించవద్దని భారతీయులను కోరారు. టర్కీలో భారతీయులు ప్రతి సంవత్సరం బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తారని.. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే దేశాల కోసం డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు. విహారయాత్రల కోసం అలాంటి దేశాలకు మనం వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. పాక్‌తో తాము సత్సంబంధాలు కొనసాగిస్తామని టర్కీ ప్రెసిడెంట్ ఎర్డోగాన్ చేసిన కామెంట్స్‌పై ఓ నెటిజన్స్ పోస్ట్ చేశాడు. దీనిపై టాలీవుడ్ హీరో నిఖిల్ రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా–పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. ఆ సమయంలో పాకిస్తాన్‌కు మద్దతుగా టర్కీతో పాటు చైనా కూడా సాయం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే టర్కీ యాపిల్స్‌ను సైతం దిగుమతి చేసుకోవడం ఆపేశారు.

## ఉస్తాద్ భగత్ సింగ్‌పై క్రేజీ అప్‌డేట్.. చిత్రంలో పవన్ ఏ పాత్రలో కనిపించనున్నారంటే..!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు రాజకీయాలతో బిజీగా ఉన్నాడు. అయితే గతంలో తాను కమిటైన సినిమాలు కొన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడు తాను అంగీకరించిన ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' చిత్ర షూటింగ్‌ను పూర్తి చేసిన పవన్, ఇక 'ఓజీ'ని కూడా వీలైనంత త్వరగా ముగించే పనిలో ఉన్నాడు. వెంట వెంటనే డేట్స్ కేటాయించి తన సినిమాలను పూర్తి చేయాలని చూస్తున్నాడు. మరోవైపు పవన్ కళ్యాణ్ %–% హరీష్ శంకర్ కాంబినేషన్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం రూపొందనుంది. గబ్బర్ సింగ్ చిత్రం తర్వాత వారిద్దరి కాంబోలో రాబోతున్న ఈ చిత్రంపై అందరిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ కోసం పవన్ సెట్‌లో అడుగు పెట్టబోతున్నారన్న వార్త బయటకు రావడంతో ఎప్పుడు ఈ చిత్రం మొదలు పెడతారని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ షూటింగ్ జూన్ 12 నుండి ప్రారంభం కానుందని అంటున్నారు. ఇక ఎట్టి పరిస్థితుల్లో 2026 ఫస్ట్ హాఫ్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ చిత్రానికి కూడా పవన్ భారీగా డేట్స్ కేటాయించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ–ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడుగా జరుగుతున్నాయట. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయం ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో తమిళ హిట్ తేరి రీమేక్‌గా ఈ చిత్రం రూపొందుతుందని వార్తలు రాగా, ఇప్పుడు హరీష్ శంకర్ స్క్రిప్ట్‌లో సీరియస్ మార్పులు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ఒక సైనికుడి హీరోయిజం, దేశభక్తితో కూడిన కథని రాస్తున్నాడని ఫిలిం నగర్ లో జోరుగా చర్చ నడుస్తుంది. పవన్ కళ్యాణ్ రియల్ లైఫ్ జనసేన ఇమేజ్‌ని, సైనికుడి పాత్రతో మిక్స్ చేసి, డైలాగ్స్‌లో రాజకీయ సెటైర్లు, మాస్ ఎలిమెంట్స్‌ని జోడించి ఫ్యాన్స్‌కి పిచ్చెక్కిపోయేలా హరీష్ శంకర్ కసరత్తులు చేస్తున్నాడట. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటించనుంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.





## 'పెద్ది' గురించి చెప్పి హైప్ పెంచిన రామ్ చరణ్

రామ్ చరణ్ మైనపు విగ్రహం.. రీసెంట్ గా లండన్ లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కోసం కుటుంబంతో కలిసి చరణ్ అక్కడికి వెళ్లాడు. విగ్రహావిష్కరణ పూర్తి కాగానే యూకేలోని తన అభిమానులని కలిసి ముచ్చటించాడు. 'పెద్ది' విశేషాలు చెప్పి హైప్ పెంచేశాడు. అభిమానులతో మాట్లాడిన చరణ్.. 'పెద్ది' సినిమా రంగస్థలం కంటే గొప్పగా ఉండబోతుంది. మామూలుగా అన్ని సినిమాలకు ఇలా చెప్పను. కానీ ఈసారి రాసిపెట్టుకోండి' అని చెప్పాడు. దీంతో అక్కడున్న ఫ్యాన్స్ అరిచి గోలగోల చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇదివరకే రిలీజ్ చేసిన 'పెద్ది' గ్లిం?ప్స్ కి మంచి రెస్పాన్స్ వస్తోంది. మరీ ముఖ్యంగా చివరలో వచ్చే క్రికెట్ షాట్ అందరికీ తెగ నచ్చేసింది. ఈ సందర్భంగా లండన్ లో ఫ్యాన్స్.. ఓ బ్యాట్ ని రామ్ చరణ్ కి బహుకరించారు. ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది. బుచ్చిబాబు దర్శకుడు కాగా.. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.